N45 NEWS జనరల్ న్యూస్ 02

# మహిళలకు ఉచిత శిక్షణ , ఉపాధి అవకాశం







పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, పెర్క.నీరజ్(ఎన్ 45 న్యూస్):గ్రామ స్వరాజ్య సంస్థ ఆధ్వర్యంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని అన్ని మండలాల్లో ప్రతి మండలం కి ఒక ట్రైనింగ్ సెంటర్ చొప్పున మహిళలకు కుట్టు శిక్షణ ఇచ్చి శిక్షణ అనంతరము ప్రశంసా పత్రము మరియు ఉపాధి అవకాశం చూపించబడును ఈ శిక్షణ 30 రోజుల లో కుట్టు శిక్షణతో పాటు డిజిటల్ అవేర్నెస్ మరియు సైబర్ ఫ్రాడ్స్ గురించి శిక్షణ ఇవ్వబడును. శిక్షణ అనంతరము కుట్టు మిషన్ కావలసిన వారికి సబ్సిడీ మీద కుట్టు మిషన్ ఇవ్వడం జరుగుతుంది. ఆసక్తి గల మహిళలు రిజిస్ట్రేషన్ కోసం జిల్లా గ్రామ స్వరాజ్య సంస్థ జిల్లా కోఆర్డినేటర్ గుండ సంధ్య (9573858145)/ కోతకొండ ధనలక్ష్మి(9652890363)ని సంప్రదించగలరు. దీని ప్రారంభోత్సవ కార్యక్రమం సోమవారం నాడు పెద్దపల్లి ఐటిఐ నందు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ పప్పుల సుధాకర్ ప్రెసిడెంట్ గ్రామ స్వరాజ్య సంస్థ మరియు డాక్టర్ సలేంద్ర కుమార్ ప్రధాన కార్యదర్శి గ్రామ స్వరాజ్య సంస్థ మరియు ప్రాజెక్టు మేనేజర్ పోలీస్ మాధవి, చలిముల పద్మారావు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు""



మణుగూరు ఎన్ 45 న్యూస్ ఏప్రిల్ 14భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి ఘనంగా నివాళులర్పించిన... మున్నూరు కాపు సంఘ నాయకుల. మణుగూరు మండల మున్నూరు కాపు సంఘ ఆధ్వర్యంలో ..ప్రపంచ మేధావి, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా వారి కాంస్య విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించిన పినపాక నియోజకవర్గం మున్నూరు కాపు సంఘం కో - ఆర్డినేటర్ వలసాల వెంకట రామారావు, మణుగూరు మండల మున్నూరు కాపు సంఘ కార్యదర్శి గాండ్ల సురేష్, జక్కుల రాజబాబు, భువనగిరి శివ సైదులు, పోట్ల ముత్తయ్య, పొగాకు వెంకటేశ్వర్లు, తోట రమేష్, మాదాడి రాజేష్, అడబాల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు...

## ఆశయాలను ఆచరణలో పెడితే మానవుడే మహనీయుడవుతాడు....ఇదే బి ఆర్ అంబేద్కర్ నమ్మిన సిద్ధాంతం




పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, పెర్క.నీరజ్(ఎన్ 45 న్యూస్):పెద్దపల్లి జిల్లా కేంద్రం లో గల 19 వ వార్డు అంబేద్కర్ నగర్ లో గల అంబేద్కర్ కమ్యూనిటీ భవనం యందు అంబేద్కర్ జయంతి సందర్భంగా హ కాలనీ ప్రజలు ఘనంగా అంబేద్కర్ జయంతి ని జరుపుకున్నారు... అంబేద్కర్ చిత్ర పటానికి పాల తో అభిషేకం చేసి,పూలతో అలంకరించి కొబ్బరికాయలు కొట్టి అనంతరం స్వీట్స్ పంపిణీ చేసుకున్నారు.తర్వాత కమిటీ సభ్యులు మాట్లాడుతూడా. బి ఆర్ అంబేద్కర్ ఏప్రిల్ 14, 1891న జన్మించారు. భారత రాజ్యాంగాన్ని రూపొందించడంలో మరియు సామాజిక సమానత్వం కోసం పోరాడడంలో ఆయన కీలక పాత్రను గౌరవిస్తూ దేశవ్యాప్తంగా అంబేద్కర్ జయంతిని జరుపుకుంటారు.అలాగే ఆశయాలను ఆచరణలో పెడితే మానవుడే మహనీయుడవుతాడు అని అంబేద్కర్ నమ్మిన సిద్ధాంతం గురించి పెద్దపల్లి జిల్లా కేంద్రం లో గల 19 వ వార్డు అంబేద్కర్ నగర్ అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ యందు జరుపుకున్న అటువంటి అంబేత్కర్ జయంతి వేడుకలలో కమిటీ సభ్యులు అంబేద్కర్ గురించి గుర్తుచేసుకోవడం జరిగింది.... ఈ కార్యక్రమంలో అంబేద్కర్ నగర్ పెద్దలు పెర్క.రాజమల్లు,ముక్కల.రాజేశం, అసం. బాలకృష్ణ, అంబాల. చిన్నా, గసిగంటి . సంతోష్,వద్దేపల్లి.శేషు,అలాగే కమిటీ సభ్యులు వద్దేపల్లి.శ్రీనివాస్, పెర్క.నీరజ్,మాచర్ల.వంశీ, పులిపక.రాజు,అసం.వినోద్,కంపెల్లి. బిట్టు , వాడ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు"





మణుగూరు ఎన్ 45 న్యూస్ ఏప్రిల్ 14 ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ప్రజా భవనాన్ నందు మండల అధ్యక్షుడు అధ్యక్షతన నిర్వహించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలకు ముఖ్యఅతిథిగా విచ్చేసి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు , అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో రెలితో మణుగూరు అంబేద్కర్ సెంటర్ నందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు .ఎమ్మెల్యే మాట్లాడుతూ అంబేద్కర్ భారతదేశ చరిత్రలో తిరుగులేని మహా నాయకుడని.ఆయన తన జీవితం మొత్తం వివక్షకు గురైన వర్గాల ఆకాంక్షలకు,హక్కుల కోసం పోరాటానికి, అంకితమయ్యారు.రాజ్యాంగ నిర్మాతగా ఆయన వహించిన పాత్ర దేశానికి దారి చూపింది.సామాజిక,ఆర్థిక,రాజకీయ సమానత్వం ఆయన కల అది నేడు కూడా శక్తివంతమైన మార్గదర్శకమని బీఆర్ అంబేద్కర్ వారు రూపొందించిన రాజ్యాంగం ద్వారానే రిజర్వేషన్లు పొందుతున్నామని అన్నారు. .ఈ కార్యక్రమంలో మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినకి నవీన్ , నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తరుణ్ రెడ్డి ,టౌన్ అధ్యక్షులు శివ సైదులు , మహిళా మండల అధ్యక్షురాలు సౌజన్య , మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, బూర్గంపాడు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు,మహిళ నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపల్లి గ్రామంలో ఘనంగా బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు....





పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, పెర్క.నీరజ్(ఎన్ 45 న్యూస్): పెద్దపల్లి మండలం కొత్తపల్లి గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పెర్క .శివ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు .జెండా ఆవిష్కరణ చేసి అంబేద్కర్ కి పూలమాలలు వేసి అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా పెర్క.శివ మాట్లాడుతూ మహనీయులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనలో ప్రతి ఒక్కరు ముందు నడవాలని కోరారు .ఈ కార్యక్రమంలోఅంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పెర్క శివ,గ్రామ సెక్రటరీ సురేందర్ రావు, ఉపాధ్యక్షులు పెర్క. అవినాష్,కొషదికారి పెర్క. రజెందర్ ,ప్రధాన కార్యదర్శి పెర్క. వంశీ,పల్లె సధనందం,పల్లె విజయ్, పెర్క. హనుమంతు, పెర్క. కనకయ్య, డీలర్ శంకర్, మెట్టు .సమ్మయ్య ,క్రాంతి, లెనిన్,విద్యాసాగర్ రెడ్డి,పల్లె అంజయ్య కనుకుంట్ల సదానందం శంకర్,కుమారస్వామి, రమేష్, చేగొండ రవికుమార్ ,సబ్బు సతీష్, దబ్బేట అనిల్,మెట్టు. లింగయ్య, ఇరవేణి రాజేందర్ పెర్క. రయమల్లు, పెర్క. మైసయ్య , పెర్క. ఇజ్రయిలు జొగు శ్రీను,జొగు .రాజయ్య, పెర్క. శ్రీకాంత్, ఇరుగురాల. శ్రీనివాస్, పెర్క .వెంకటేష్ , నాగరాజు, పంగా శశి, బిన్ను,పేర్క రవి,పేర్క సధి,పేర్క స్వామి, పేర్క నిఖిల్ ,టోనీ, అంజి,కళ్యాణ్ అలాగే అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# అంబేద్కర్ ఆశయాలు నేరవేర్చే దిశగా మోదీ పాలన..



బయ్యారం,ఎన్ 45 న్యూస్, అంబేద్కర్ ఆశయాలు నేరవేర్చే దిశగా మోదీ పాలన సాగుతోందని బిజెపి బయ్యారం మండల అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ అన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా బయ్యారం బస్టాండ్ సెంటర్,ఎస్సి కాలనిలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరంఆయన మాట్లాడుతు దేశంలో ఆర్థిక అసమానతలు పోయి సమానత్వం సిద్దించాలని,ఇందులో భాగంగానే స్వాతంత్ర్యం వచ్చి 100 ఏళ్ళు పూర్తయ్యే నాటికి..అంటే 2047 కల్లా వికసిత్ భారత్ లక్ష్యంతో ముందుకు వెళు _న్నామని అన్నారు.బడుగు బలహీన వర్గాల అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమని,దేశంలో అంబేద్కర్ లక్ష్యాలు, ఆకాంక్ష నెరవేరాలని,అంబేద్కర్ స్ఫూర్తిని అందరూ గుండెల్లో నింపుకోవాలని  తుమ్మల శ్రీను అన్నారు.ఇక అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రజలందరికీ ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# గౌరారంలో డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహన్ని ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే హరిప్రియ.



బయ్యారం, ఎన్ 45 న్యూస్ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భాన్ని పురస్కరించుకొని బయ్యారం మండలంలోని గౌరారం గ్రామపంచాయతీ నందు తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా దళితుల అభ్యున్నతి కొరకు ప్రవేశపెట్టిన దళిత బంధు పథకాన్ని పొందిన 56 కుటుంబాల వారు స్వయం సమృద్ధి సాధించి,ఆర్థిక పురోగతి పొంది నేడు స్వతహాగా 56 కుటుంబాల వారు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి కృతజ్ఞతా భావంతో ఏర్పాటు చేసుకున్న అంబేద్కర్ విగ్రహా ఆవిష్కరణను సోమవారం బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొని గ్రామస్తులతో కలిసి విగ్రహాన్ని ఆవిష్కరించారు.మేళ తాళాలతో గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు.విగ్రహావిష్కరణ అనంతరం మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ఆశయ సాధనలో రాష్ట్రంలో ఏ ఒక్క వర్గం వారు కూడా ఇబ్బంది పడకుండా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అడుగుజాడల్లో నిత్యం పయనిస్తూ దళిత కుటుంబాల అభ్యున్నతే ధ్యేయంగా ప్రవేశపెట్టిన దళిత బంధు పథకం ద్వారా గౌరారం గ్రామంలోని 56 కుటుంబాల వారు స్వయం సమృద్ధి సాధించి ఆర్థికంగా పురోగతి పొంది,నేడు అందుకు కృతజ్ఞతగా డాక్టర్.అంబేద్కర్ విగ్రహాన్ని స్వయంగా ఏర్పాటు చేసుకోవడం అనేది గొప్ప విషయం అని అన్నారు. ఆనాడు దళితుల అభ్యున్నతి కొరకు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన దళిత బంధు పథకాన్ని పైలట్ ప్రాజెక్టు కింద గౌరారం గ్రామంలో 56 కుటుంబాల వారికి అందించి వారికి ఆర్థిక భరోసా కల్పించడం జరిగిందని అన్నాడు.ఎన్ని ఇబ్బందులు అవాంతరాలు ఎదురైనా ఎక్కడ వెనుకకి తగ్గకుండా విగ్రహావిష్కరణలో విజయం సాధించడం సంతోషకర విషయం అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాత గణేష్,గంగుల సత్యనారాయణ,దేవి వెంకన్న,వజ్జా భద్రయ్య,ఏనుగుల ఐలయ్య,రేఖ యాకయ్య,బానోత్ శీను,పాటి రేణుక,నెమలి ధనలక్ష్మి,తాటి వెంకన్న,యదనాల మహేశ్వరి,పరుచూరి వెంకటేశ్వర్లు,పూల వీరన్న,బద్దిపూరి వీరన్న,గుర్రం మురళి,కందుకూరి సుధాకర్, నిరుడు రవీందర్, పేరం నరేష్,గంగుల హరిప్రసాద్,తదితరులు పాల్గొన్నారు